e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక



విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శుక్రవారం 26-12-2025 సంపుటి : 1 సంచిక :189 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానంలో...

# సేవలందించాలి

**సుస్థిరాభివృద్ధితో పాటు స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు నిర్దేశించుకోవాల్సిన అంశాలపై అధికారులతో సీఎం చర్చ**

- ప్రభుత్వ శాఖల మధ్య మెరుగైన సమన్వయం రూపొందించాలి
- తక్కువ వ్యయంతో ఇంధనం, విద్యుత్, రవాణా, నీటి భద్రత అందించటమే లక్ష్యం
- స్వర్ణాంధ్ర లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి : స్వర్ణాంధ్ర లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి సీఎస్ విజయానంద్‌తో పాటు జలవనరులు, రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానంలో వేగంగా పౌరులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. సుస్థిరాభివృద్ధితో పాటు స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు నిర్దేశించుకోవాల్సిన అంశాలపై అధికారులతో సీఎం చర్చించారు. ప్రభుత్వ శాఖల మధ్య మెరుగైన సమన్వయం, తక్కువ వ్యయంతో ఇంధనం, విద్యుత్, రవాణా, నీటి భద్రత అందించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జీరో పావర్టీ, మానవ వనరుల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సాంకేతికత మేళవింపు తదితర అంశాల ఆధారంగా లక్ష్యాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.



## ఏపీ ప్రజలకు...

# కిక్కిచ్చే న్యూస్..!!

**రూ.లక్ష విలువ చేసే బైక్ ఫ్రీ..**

**కొత్త పథకం అమలుకు రంగం సిద్ధం..**

ఏపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోంది. కొత్తగా అనేక పథకాలు ప్రవేశపెడుతోంది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది. ఇప్పటికే సూపర్ సిక్స్‌లో భాగంగా అనేక హామీలను నెరవేర్చగా.. ఇప్పుడు మరో హామీకి సిద్ధమవుతోంది. అదేంటంటే..

..2వ పేజీలో





## విమాన ప్రయాణికులకు

# గుడ్ న్యూస్..!!

**కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కీలక ప్రకటన..**

దేశ విమానయాన రంగంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర ప్రభుత్వం అనుమతితో శంఖ్ ఎయిర్, అల్ హింద్ ఎయిర్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ అనే మూడు కొత్త విమాన సంస్థలు త్వరలో సేవలు ప్రారంభించనున్నాయని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇది మార్కెట్లో పోటీని పెంచి, ప్రయాణికులకు తక్కువ ధరకే విమాన టికెట్లను అందిస్తుంది

భారత విమానయాన రంగం కొత్త పుంతలు తొక్కుతోంది. విమాన సంస్థల మధ్య పోటీని పెంచి, ప్రయాణికులకు తక్కువ ధరకే విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. దేశంలో మరో మూడు కొత్త విమాన సంస్థలు అందుబాటులోకి రానున్నాయి. శంఖ్ ఎయిర్, , అల్ హింద్ ఎయిర్, ఫ్లై ఎక్స్‌ప్రెస్ అనే మూడు కొత్త విమానయాన సంస్థలు త్వరలో కార్యకలాపాలు ప్రారంభించనున్నాయని కేంద్రమంత్రి రామ్ మోహన్ నాయుడు ప్రకటించారు. మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు గత వారం రోజులుగా ఈ కొత్త ఎయిర్‌లైన్స్ బృందాలతో విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఈ మూడు సంస్థలకు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ లభించింది. ఏ విమాన

..2వ పేజీలో

# సర్కార్ దవాఖానాల్లో కొత్త రూల్స్..!!

- ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సమర్ధవంతంగా అమలు చేస్తున్నాం
- మిగిలిపోయిన పదార్థాలను అక్కడే పారవేయడం వల్ల ఎలుకల బెడద పెరుగుతోంది
- ఈ సమస్యను రూపుమాపేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టింది
- ఆస్పత్రి భవనాల్లోని పగుళ్లు, రంధ్రాలను సిమెంట్‌తో శాశ్వతంగా మూసివేస్తున్నాం
- ముఖ్యంగా వార్డుల్లో పేషెంట్ అటెండర్లు భోజనం చేయడంపై కఠిన నిషేధం విధిస్తున్నాం
- పేషెంట్ సహాయకులు క్యాంటీన్లలో మాత్రమే ఆహారం తీసుకోవాలి
- ఆసుపత్రి అంతట చెత్త డబ్బాలను వినియోగిస్తున్నాం..నిలువ చెత్తను ఎప్పటికప్పుడు తరలిస్తున్నాం

**వైద్యశాఖ కీలక నిర్ణయం..**

ప్రభుత్వాసుపత్రులను సురక్షితమైన, పరిశుభ్రమైన హీలింగ్ జోన్‌లుగా మార్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమలు చేస్తూ, ఎలుకల సమస్యను పరిష్కరించేందుకు కఠిన నిబంధనలు ప్రవేశపెట్టింది. వార్డులలో ఆహారం తినడాన్ని నిషేధించింది. పగుళ్లను మూసివేస్తూ, చెత్తను తరలిస్తూ ప్రజల సహకారాన్ని కోరుతోంది.

తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రులను కేవలం చికిత్సా కేంద్రాలుగానే కాకుండా,



రోగులకు పూర్తి సురక్షితమైన, ఆరోగ్యకరమైన హీలింగ్ జోన్లుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ఆసుపత్రుల్లో పారిశుధ్యం, భద్రత ప్రమాణాలను పెంచేందుకు సరికొత్త సంస్కరణలు అమలు చేస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నరేంద్ర కుమార్ వెల్లడించారు. ఆసుపత్రిలో పారిశుధ్యం, భద్రత కోసం ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ హాస్పిటల్ ఫెసిలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. ఇటీవల కొన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎలుకల సమస్య వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే. దీనిపై డీఎంఈ స్పందిస్తూ..

..2వ పేజీలో

## వృద్ధురాలికి ఇచ్చిన మాట కోసం..

# ఇప్పటంలో పవన్ పర్యటన

**స్వయంగా తానే ఇంటికెళ్లి.. వృద్ధురాలికి ఇచ్చిన మాట నిబెట్టుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

- జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలు
- అప్పట్లో పవన్ కల్యాణ్ ఈ గ్రామంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు
- ఎన్నికల్లో గెలిచాక మళ్లీ రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వృద్ధురాలు ఆయన్ను కోరింది
- ఈ నేపథ్యంలో ఆమెకు ఇచ్చిన మాట మేరకు ఇప్పటం చేరుకున్న పవన్..
- వృద్ధురాలికి రూ.50వేలు, ఆమె మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు
- ఆమె మనవడి చదువు కోసం ప్రతి నెలా తన వేతనం నుంచి రూ.5వేలు ఇవ్వాలని నిర్ణయం
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- ఇచ్చిన మాట ప్రకారం పవన్ తమ ఇంటికి రావడం సంతోషంగా ఉంది
- ఇంటికి పెద్ద కుమారుడిలా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారని ఆనందం వ్యక్తం
- కుటుంబానికి అండగా ఉంటామన్నారని తెలిపారు : నాగేశ్వరమ్మ

అమ్మా నీ పెద్ద కొడుకుని వచ్చా.. నిన్ను చూడడానికి వచ్చా.. బాగున్నావా.. నీ ఆరోగ్యం ఎలా ఉంది.. నాలుగు రోజులుగా నిన్ను చూసేందుకు వద్దామంటే వీలుపడలేదు.. నీకిచ్చిన మాట కోసం ఈ రోజు పనులన్నీ వాయిదా వేసుకుని వచ్చా అంటూ మంగళగిరి నియోజకవర్గం, ఇప్పటం గ్రామానికి చెందిన వృద్ధురాలు నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆమెను ఆప్యాయంగా పలకరించారు.



గత ప్రభుత్వ హయాంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారన్న అక్కసుతో ఇప్పటంలో ఇళ్ల కూల్చివేతల సమయంలో గత పాలకుల దాష్టీకాలకు ఎదురు నిలచిన శ్రీమతి నాగేశ్వరమ్మ.. నా బిడ్డ శ్రీ పవన్ కళ్యాణ్ వస్తారు.. మీ బెదిరింపులకు భయపడం అంటూ రోడ్డెక్కారు. దీంతో నాడు పవన్ కళ్యాణ్ స్వయంగా ఆ

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం చేరుకున్నారు. వైకాపా హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లు కూల్చివేశారు. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతో ఇలా చేశారనే ఆరోపణలున్నాయి. అప్పట్లో పవన్ కల్యాణ్ ఈ గ్రామంలో పర్యటించి బాధితులకు ధైర్యం చెప్పారు. ఎన్నికల్లో గెలిచాక మళ్లీ రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వృద్ధురాలు ఆయన్ను కోరింది. ఈ నేపథ్యంలో ఆమెకు ఇచ్చిన మాట మేరకు ఇప్పటం చేరుకున్న పవన్.. నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. ఆయనకు వృద్ధురాలు ఆప్యాయంగా స్వాగతం పలికారు. ఆమెను పవన్ ఆత్మీయ ఆలింగనం చేసుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. వృద్ధురాలికి రూ.50వేలు, ఆమె మనవడి చదువుకు రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. నాగేశ్వరమ్మ కుటుంబసభ్యులతో ఆయన మాట్లాడారు. ఆమె మనవడి చదువు కోసం ప్రతి నెలా తన వేతనం నుంచి రూ.5వేలు ఇవ్వాలని పవన్ నిర్ణయించారు. అనంతరం నాగేశ్వరమ్మ మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పవన్ తమ ఇంటికి రావడం సంతోషంగా ఉందన్నారు. ఇంటికి పెద్ద కుమారుడిలా యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారని ఆమె చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామన్నారని తెలిపారు.

గ్రామానికి వెళ్లి అందరికీ భరోసా ఇచ్చారు. నాగేశ్వరమ్మ ఇంటి కొడుకుగా అండగా నిలుస్తాను అని పవన్ కళ్యాణ్ ప్రకటించారు. అయితే గెలిచిన తరవాత తన ఇంటికి రావాలని నాగేశ్వరమ్మ పవన్‌ను కోరారు. ఆమెకు ఇచ్చిన మాట మేరకు బుధవారం నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆమె యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులందరినీ పేరుపేరునా పలుకరించారు.

**సంక్రాంతికి చీర, ఖర్చులకు రూ. 50 వేల ఆర్థిక సాయం...** ఆ ఇంటికి కుమారుడిగా నాగేశ్వరమ్మ గారికి సంక్రాంతి పండుగ కానుకగా చీర బహూకరించారు. ఖర్చుల నిమిత్తం మరో రూ. 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. దివ్యాంగుడైన నాగేశ్వరమ్మ మనుమడు మనోజ్ సాయి చదువుల నిమిత్తం రూ. లక్ష సాయం చేశారు. ఆమె కుమారుడు శ్రీ కొండయ్య క్యాన్సర్ తో బాధపడుతున్న విషయం తెలుసుకుని చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 3 లక్షలు ఇచ్చారు. నీ ఆరోగ్యం జాగ్రత్త అమ్మా అని చెప్పి అక్కడి నుంచి వెనుదిరిగారు.

**అద్యంతం ప్రజల్లో మమేకం.. పూలవర్షంతో స్వాగతించిన జనం....** పవన్ కళ్యాణ్ ఇప్పటం పర్యటనకు వస్తున్నారని తెలుసుకున్న ప్రజలు ఆయనకు దారి పొడవునా పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు.

..2వ పేజీలో

# పల్లె పండుగ 2.0తో గ్రామాభివృద్ధికి బాటలు

**- చెమూరులో సీసీ రోడ్ల శుభారంభం**



శ్రీకాళహస్తి, డిసెంబర్ 25,గాయత్రి వార్తలు:రిపోర్టర్ : రంజిత్

గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పల్లె పండుగ 2.0 కార్యక్రమం ద్వారా చెమూరు గ్రామం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఒక్క రోడ్డు కూడా వేయని దుస్థితి నుంచి బయటపడి, నేడు తొట్టంబేడు మండలం చెమూరు పంచాయతీ పరిధిలోని అన్ని వీధుల్లో సుమారు రూ.25 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో చెమూరు పంచాయతీ నందు సీసీ రోడ్లకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో సరైన రహదారులు లేక ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, తాము ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ఆధునీకరించిన సీసీ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించామని తెలిపారు.ప్రతి పల్లెకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి, గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. చెమూరు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణంతో రాకపోకల సమస్యలు పూర్తిగా తొలగి, గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని చెప్పారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణాన్ని తలపించారు. తమ చిరకాల సమస్యకు పరిష్కారం చూపిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి సేవలో ప్రముఖ సినీ దర్శకుడు మెహర్ రమేష్





శ్రీకాళహస్తి, డిసెంబర్ 25, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్

ప్రముఖ సినీ దర్శకుడు మెహర్ రమేష్ గురువారం సతీసమేతంగా శ్రీకాళహస్తి దేవస్థానానికి దర్శనార్థం విచ్చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం చైర్మన్ కొట్టె సాయి ఆయనకు ఆత్మీయ స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం ఆలయ సంప్రదాయాలు, మర్యాదల ప్రకారం మెహర్ రమేష్ ని ఘనంగా సత్కరించి, ఆలయ వేద పండితుల చేత ఆశీర్వచనం అందజేశారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన ట్రస్ట్ బోర్డు సభ్యులు పగడాల మురళి, మాధవ మహేష్,ఢిల్లీ బాబు, రఘు, కుమార్ ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

# సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభించిన గంగలపూడి గిరిధర్ రెడ్డి

**- యువత క్రీడల వైపు మరింత ఆకర్షితులు కావాలి గిరిధర్ రెడ్డి**

శ్రీకాళహస్తి, డిసెంబర్ 25,గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీని గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గంగలపూడి గిరిధర్ రెడ్డి హాజరై అకాడమీని ప్రారంభించారు.ఈ సందర్భంగా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిధర్ రెడ్డి వాలీబాల్ టోర్నమెంట్ను కూడా గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. టోర్నమెంట్‌లో శ్రీకాళహస్తి నియోజకవర్గానికి చెందిన యువత భారీ సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ఆటలను కొనసాగించి టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో గంగలపూడి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీకాళహస్తి నియోజకవర్గ యువతలో క్రీడల పట్ల మంచి ఆసక్తి ఉందని, ఆ ఆసక్తిని మరింత పెంపొందించేందుకు సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీ లాంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఇటువంటి అకాడమీలు యువతను క్రీడల వైపు మళ్లించి శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని తెలిపారు. సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీ దినదినాభివృద్ధి చెందుతూ భవిష్యత్తులో ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ దిశగా అకాడమీ మేనేజ్‌మెంట్ చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొంటూ అకాడమీ నిర్వాహకులకు గిరిధర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా శ్రీకాళహస్తి యువతలో క్రీడల పట్ల మరింత ఉత్సాహం పెరిగిందని, భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో గంగల పూడి అజయ్ కుమార్ రెడ్డి, పుల్లూరు చంద్రారెడ్డి, చంద్రశేఖర్ మరియు ఆర్గనైజర్స్ బాలాజీ, రంజిత్ క్రీడాకారులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



శ్రీకాళహస్తి, డిసెంబర్ 25, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్

శ్రీకాళహస్తి పట్టణంలోని కాసగార్డెన్ చర్చ్ వద్ద నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి పండుగ సంబరాల్లో భాగమయ్యారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా చర్చ్ ప్రాంగణం భక్తి, ఆనంద వాతావరణంతో సందడి చేసింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, క్రైస్తవ సోదరులతో కలిసి ఈ పవిత్ర వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ప్రభువు యేసుక్రీస్తు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, శాంతి సమృద్ధిగా ఉండాలని హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.క్రిస్మస్ వేడుకలు మత సామరస్యానికి ప్రతీకగా నిలిచి, సమాజంలో ప్రేమ, ఐక్యత భావాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో క్రైస్తవులు పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు ఎమ్మెల్యే తెలిపారు

# ఆదర్శ గృహిణి అంగేరి మునెమ్మకు సీపీఎం ఘన నివాళి

శ్రీకాళహస్తి, డిసెంబర్ 25,గాయత్రి వార్తలు రిపోర్టర్ : రంజిత్



తిరుపతి జిల్లా సీపీఎం మాజీ కార్యదర్శి, ప్రస్తుత కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్యకు సతీ వియోగం కలిగింది. ఆయన భార్య అంగేరి మునెమ్మ (54) గురువారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు.రాజీవ్ నగర్‌లోని పుల్లయ్య నివాసంలో మునెమ్మ అంత్యక్రియలు నిర్వహించగా, పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు హాజరై మృతదేహానికి నివాళులు అర్పించారు. ముందుగా తిరుపతి జిల్లా సీపీఎం కమిటీ ఆధ్వర్యంలో మునెమ్మ మృతదేహంపై ఎర్రజెండా కప్పి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా "మునెమ్మ అమర్ రహే" అంటూ నినాదాలు చేశారు.అనంతరం పుల్లయ్యను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, పార్టీ ఆయనకు అండగా ఉంటుందని నేతలు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం తిరుపతి జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మూలం రమేష్, చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి డాక్టర్ బత్తెయ్య నాయుడు, సీపీఐ జిల్లా కార్యదర్శి మురళీ, ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, దాసరి జనార్ధన్, పెనగడం గురువయ్య, రెడ్డిపల్లి సురేష్, గెడి వేణు తదితరులు పాల్గొని మునెమ్మకు నివాళులు అర్పించారు.

**- మునెమ్మ ఆదర్శ గృహిణి:**

**వందవాసి నాగరాజు**

ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు మాట్లాడుతూ, అంగేరి మునెమ్మ ఆదర్శ గృహిణి అని అన్నారు. భర్త పుల్లయ్య చేపట్టిన త్యాగాలు, పోరాటాలు, ఉద్యమాల్లో ఆమె తనవంతు మద్దతుగా నిలిచిందని కొనియాడారు. జీవితకాలం సీపీఎం సభ్యురాలిగా ఉంటూ భర్త కష్టసుఖాల్లో పాలు పంచుకుందనీ, ఐద్వా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిందని గుర్తు చేశారు.ఒకవైపు గృహిణిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న మునెమ్మ మృతి సీపీఎం కు తీరని లోటని ఆయన వాపోయారు. ఆమె ఆశయాల సాధన కోసం పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# పుల్లారెడ్డి కండ్రిగలో కృష్ణారెడ్డి కర్మక్రియల్లో పాల్గొన్న బియ్యపు మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి, డిసెంబర్ 25, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : రంజిత్



శ్రీకాళహస్తి మండలం పుల్లారెడ్డి కండ్రిగ గ్రామానికి చెందిన పాగాలా కృష్ణారెడ్డి ఇటీవల ఆకస్మికంగా మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆయన కుమారుడు పాగాలా శేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులకు పరామర్శగా నిర్వహించిన కర్మక్రియల్లో శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా బియ్యపు మధుసూదన్ రెడ్డి మృతునికి నివాళులు అర్పించి, శేఖర్ రెడ్డి కుటుంబాన్ని ఓదార్చుతూ తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూర్ తారక శ్రీనివాసులు, నియోజకవర్గ పరిశీలకు ఓడూరు గిరిధర్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ సీనియర్ నాయకులు బర్రి సుదర్శన్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి, యుగంధర్ రెడ్డి, చంద్రారెడ్డి, గంగిరెడ్డి, సుబ్బారెడ్డి, రవీంద్రారెడ్డి, శివారెడ్డి, శరవణ కుమార్, శ్రీవారి సురేష్, కంట ఉదయ్ కుమార్, పటాన్ ఫరీద్, చెర్లోపల్లి చిట్టి, యశ్వంత్ రెడ్డి, జై చంద్ర రెడ్డి, అస్లాం, సుధాకర్ రెడ్డి, జీవీకే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలన దినోత్సవంగా వాజ్‌పేయి జయంతి

**- అమరావతిలో రాష్ట్ర, కేంద్ర నేతలతో కోలా ఆనంద్ హాజరు**

శ్రీకాళహస్తి డిసెంబర్ 25, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్

భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి సందర్భంగా అమరావతిలో ఏర్పాటు చేసిన అటల్ స్మృతి వనం మరియు వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో కూడా ఆయన పాల్గొని వాజ్‌పేయి గారి సేవలను స్మరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో వాజ్‌పేయి పాలనను గుర్తు చేస్తూ, దేశానికి సుపరిపాలన అందించిన మహానేత వాజ్‌పేయి అని నేతలు పేర్కొన్నారు. అందుకే ఆయన జయంతి రోజును సుపరిపాలన దినోత్సవంగా దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సామాన్య స్థాయి నుంచి అసామాన్య స్థాయికి ఎదిగి, ఎలాంటి పరిస్థితులనైనా చిరునవ్వుతో ఎదుర్కొని నిలబడిన మహానుభావుడు వాజ్‌పేయి అని కొనియాడారు.ఈ ముగింపు కార్యక్రమంలో ప్రముఖులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ , భూపతిరాజ్ శ్రీనివాస్ వర్మ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ , రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం %ఛ% వైద్య విద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ , అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సిఎం రమేష్, ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు సోము వీరాజు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.





# సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభోత్సవంలో గంగిపూడి గిరిధర్ రెడ్డి వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహంగా ముగింపు

శ్రీకాళహస్తి, డిసెంబర్ 25, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : రంజిత్





సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన గంగిపూడి గిరిధర్ రెడ్డి వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహభరితంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో కరకంబాడి వాలీబాల్ టీం ప్రథమ విజేతగా నిలవగా, శ్రీకాళహస్తికి చెందిన గణేష్ వాలీబాల్ టీం ద్వితీయ విజేతగా నిలిచింది. టోర్నమెంట్‌లో ప్రతిభ చూపిన విజేత జట్లకు సంకల్ప్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో గంగిపూడి గిరిధర్ రెడ్డి షీల్డ్‌తో పాటు మెడల్స్‌ను ఘనంగా బహూకరించారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి, భవిష్యత్‌లో ఉత్తమ క్రీడాకారులను తయారు చేయడమే అకాడమీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్‌కు స్థానిక క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలను ఉత్సాహంగా వీక్షిస్తూ క్రీడా వాతావరణాన్ని తలపించారు.

# నిజాయితీ పరులకు పట్టం కట్టిన ఆత్మకూర్ ప్రజలు

**- రాజు చేసిన సేవే రెండోసారి సర్పంచిగా గెలిపించింది**

**- ఇలాంటి సమాజ సేవకునికి అండగా ఉంటాం అభివృద్ధి చేస్తాం**

**- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



గాయత్రి వార్తలు : అభివృద్ధికి నోచుకోని ఆత్మకూర్ గ్రామాన్ని రాష్ట్ర ఉత్తమ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేసిన రాజు సేవలను గుర్తించిన ప్రజలు ఎన్ని నోట్లు ఇచ్చినా కూడా అభివృద్ధికి పట్టం కట్టారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కొనియాడారు. గురువారం ఆత్మకూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచి పర్వతగిరి మహేశ్వరి రాజు ప్రమాణ స్వీకారోత్సవానికి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని, సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజుకు పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ గజమాలతో సన్మానించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సర్పంచిని ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆత్మకూరులో జరుగుతున్న అభివృద్ధికి ఆత్మకూరు ప్రజలతో పాటు మండల ప్రజల ఆదరణ పెరుగుతుండడంతో నా భర్త సర్పంచ్ రాజు పై చూసి ఓర్వలేక కుట్రలు చేశారన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పార్టీ మారాలని ఎంతో ఒత్తిడి చేసిన మారకపోవడంతో నమ్ముకున్న పార్టీ కోసం నిజాయితీగా నిలబడ్డారన్నారు. పార్టీ మారుతే నీకు కావలసిన పనులు ఏది కావాలంటే అది ఇస్తాం మా పార్టీలోకి రావాలి లేకుంటే నీ సంగతి చూస్తామని బెదిరించినా కూడా జంక లేదన్నారు. అంతటి తోటి ఆగకుండా మహిళల కోసం బతుకమ్మ గడ్డతోపాటు ఇప్పలకుంట కట్ట వద్ద ఎంతో శ్రమించి అభివృద్ధి చేశారని అన్నారు. మహిళలు బతుకమ్మలు ఆడుకుంటుంటే సెంట్రల్ లైటింగ్ ఓపెనింగ్ అని వచ్చి బతుకమ్మ పైనుంచి కారును పోనీడమే కాకుండా నా భర్త పై అక్రమ కేసులు పెట్టించి మా ఇంటి పై దాడి చేయించారు మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అని అన్నారు. ఎస్సీ ఎస్టీ ఆక్ట్ నుండి ఎన్నో కేసులు పెట్టించిన కూడా నమ్ముకున్న పార్టీ కోసం ధైర్యంగా ఎదుర్కొన్నాడని సర్పంచి అన్నారు. శక్తి వంచన లేకుండా అప్పటి జిల్లా కలెక్టర్ హరిత సహకారముతో ఆత్మకూరును జిల్లా రాష్ట్ర ఉత్తమ గ్రామపంచాయతీగా ఎంపిక కావడం తోపాటు అవార్డును అందించారని అన్నారు. గత ప్రభుత్వంలో దాడులు దౌర్జన్యాలు చేస్తున్న కూడా ప్రజల అండదండలతో పార్టీని బలోపేతం చేయడం వల్లనే ఆత్మకూర్ ప్రజలు ఆదరించారని సర్పంచి పర్వతగిరి మహేశ్వరి రాజు అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి అండదండలతో ఆత్మకూరు మండలాన్ని జాతీయస్థాయిలో ఎంపిక కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు పై ఇన్ని రకాల కుట్రలు జరిగిన విషయం నాకు తెలియదు. ఆత్మకూరు ప్రజలు అభివృద్ధికి నిజాయితీపరుడైన పర్వతగిరి రాజు మహేశ్వరునికి పట్టం కట్టడం అభినందనీయమని కొనియాడారు. నా ఎన్నికల్లో కూడా అక్రమంగా సంపాదించిన సంపాదన ఓటుకు 5000 వరకు ఇచ్చినా కూడా నన్ను ఆదరించి ఓట్లు వేసిన ఆత్మకూరు ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. పరకాల నియోజక వర్గంలో జరిగిన అవినీతి అక్రమాలు దోపిడి నాకంటే ఎక్కువ మీకే తెలుసునని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. పర్వతగిరి మహేశ్వరీ రాజును ఆదరించి గెలిపించిన ఆత్మకూరు ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు ప్రత్యేకంగా ఎమ్మెల్యే పండు నుంచి కూడా నిధులు కేటాయించి మరింత ఆదర్శంగా అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. ఏ ఎన్నికలైనా అవినీతిపరులకు ఓట్లు వేస్తే దోచుకుంటారు తప్ప ఆదర్శంగా అభివృద్ధి చేయరని ఎమ్మెల్యే అన్నారు. నిజాయితీపరులకు ఓట్లు వేస్తేనే గ్రామాలు నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందని కొందరు విద్యావేత్తలు కూడా నోట్లకు ఓట్లు అమ్ముకుంటున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ఇప్పటికైనా నిజాయితీగా పనిచేసే వారికే పట్టం కట్టాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు.

# సామాజిక తనిఖీ పై పలు అనుమానాలు.

పెదకూరపాడు డిసెంబర్ 25 గాయత్రి వార్తలు : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో సుమారు 11 కోట్ల విలువైన పనులు చేపట్టారు. 1450 వరకు ఐడీల్లో పనులు చేసి పది కూలీలకు వేతనాల ద్వారా 8.35 కోట్లు చెల్లించారు. సామాజిక తనిఖీ ద్వారా ఉపాధి హామీ పథకంలో






పారదర్శకత పెంపొందించవలసింది పోయి పనికి అధికారులతో లాలూచీపడి మొక్కుబడి గా సాగిందని స్థానిక ప్రజలు తెలిపారు. సామాజిక తనిఖీ ప్రజావేదిక ఎవరికి తెలియకుండానే విచ్చేసిన పీడీతో కలుపుకొని మామ" అనిపించారు. సరైన పర్యవేక్షణ కొరవడి లోపాలను గుర్తించడంలో సామాజిక తనిఖీ సిబ్బంది నిర్లక్ష్యం వహించారని, ప్రజలన్నారు. అరా కొరగా తనిఖీలు నిర్వహించి కొద్దిపాటి లోపాలనే చూపించి సరి చేశారు. గుట్టు చప్పుడు కాకుండా సాయంకాలం నుంచి రాత్రి వరకు సామాజిక తనకి అభివృద్ధి కార్యాలయం వద్ద నిర్వహించారు. గ్రామంలో డప్పు కొట్టించాలి సామాజిక తనిఖీ గురించి కలపాల్సి ఉండగా అలాంటివి మచ్చుకైనా కనబడకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు తనిఖీ అధికారులు ఏపీవోలు కుమ్మక్కై మొక్కుబడి తంతుగా సాగించారు.

# పద్మశాలి కుల బంధువులందరూ రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలి.....

**- తెలంగాణ రాష్ట్ర పద్మశాలి అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్......**

**- కాప్రా సంఘం నూతన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ.....**

గాయత్రి వార్తలు : మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని కాప్రా మండల్, మార్కండేయ నగర్ లోని,మార్కండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 34వ వార్షికోత్సవ సభను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పద్మశాలి కుల బంధువులందరూ రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని, కొద్ది రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామపంచాయతీ మరియు వార్డు సభ్యుల ఎన్నికలలో గెలుపొందిన పద్మశాలి నూతన సర్పంచ్ మరియు వార్డ్ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. త్వరలో జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో కూడా పద్మశాలి కుల బంధువులందరూ ఎన్నికల పోటీలో ముందుండి విజయ డంకా మోగించాలని ఆయన పద్మశాలి కుల బంధువులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం వైస్ ప్రెసిడెంట్ గుంటుక మహేష్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ పాస్ కంటి మల్లేశం, స్టేట్ సెక్రటరీ వనమాల శంకర్, ధ్రువ కుమార్, వల్లకాటి శ్రీనివాస్, హైదరాబాద్ తూర్పు మీడియా ఇంచార్జ్ దాస శ్రీధర్ పాల్గొన్నారు.






# కియాఘుర్ పర్వతాధిరోహణ కి బానోత్ వెన్నెలకు ఆర్థిక సహాయం అందజేసిన ఎమ్మెల్యే...

గాయత్రి వార్తలు : కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం సోమారిపేట గ్రామానికి చెందిన బానోత్ వెన్నెల కియాఘుర్ పర్వతాన్ని ఆదిరోహించడానికి వెళ్తున్న సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్మానం చేసి వీడ్కోలు పలికిన బిజెపి నాయకులు. ఈ సందర్భంగా వెన్నెల మాట్లాడుతూ. మొదట తాను ఈ రంగంలో అడిగినప్పుడు గతంలో ఎమ్మెల్యే గా గెలవక ముందు 25 రూపాయల ఆర్థిక సహాయం చేశారని, తర్వాత దక్షిణ ఆఫ్రికా దేశంలోని టాంజానియా లోని 5847 మీటర్ల ఎత్తు గల కిలిమంజారో నీ అధిరోహించడం జరిగిందనీ, ప్రస్తుతం హిమాలయాలను అధిరోహించే క్రమంలో శిక్షణలో భాగంగా ప్రస్తుతం లే లగ్దాక్ లో ఉన్న 6100 మీటర్ల ఎత్తైన కియాఘుర్ పర్వతాన్ని అధిరోహించేందుకు ఈ నెల 28 న లే లడ్డక్ నుండి ప్రారంభించనున్న సందర్భంగా కామారెడ్డి నుండి ప్రారంభం అయి కామారెడ్డి కి చేరుకునే వరకు అయ్యే ఖర్చు సుమారు 5 లక్షల 50 రూపాయలు తన చిన్ననాటి మిత్రులు అయినటువంటి డా:విజయ్, ఆనంద్, డా: దినేష్ రెడ్డి, డా:రవీందర్ రెడ్డి, వ్యాపారవేత్త గబ్బుల శేఖర్ కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అందరూ కలిసి ఇవ్వడం జరిగిందనీ వారికి కృతజ్ఞతలు తెలిపింది. బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ విపుల్ జైన్ మాట్లాడుతూ. పర్వతాధిరోహణ కు బానోత్ వెన్నెల అడిగిన వెంటనే తన సొంత డబ్బులు 5 లక్షల 50 వేల రూపాయలు ఇవ్వడమే కాకుండా అన్ని రకాల సౌకర్యాల కల్పనలు కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి కృషి చేశారని, ఈ రకంగా కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన యువత క్రీడలు, చదువులు, ఇతర రంగాల్లో నైపుణ్యం ప్రదర్శించిన వారికి తన వంతుగా సహాయ సహకారాలు అందించడంలో కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ముందుంటారని అన్నారు. ప్రతి ఒక్కరు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తూ కామారెడ్డి నియోజకవర్గం అన్ని రంగాల్లో ముధంజలో ఉండాలన్నదే కే.వి.ఆర్. కళ అని అన్నారు.



# పల్నాడు జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలుగా ముంతాజ్..

పెదకూరపాడు గాయత్రి వార్తలు : నియోజకవర్గ వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మహిళా నాయకురాలు షేక్ ముంతాజ్ కు జిల్లా టిడిపి ఉపాధ్యక్షురాలుగా అవకాశం లభించింది. ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సూచనలతో ఈ అవకాశం లభించిందని ముంతాజ్ అన్నారు. మహిళా నాయకురాలు అయి ఉండి రాత్రంతా పగలనకా కార్యకర్తల కోసం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి ముంతాజ్ అని పలువురు నాయకులు కొనియాడారు. మహిళల్లో చైతన్యం తీసుకువచ్చి ప్రతి ఒక్కరికి నేనున్నా అంటూ ధైర్యం చెప్పి పార్టీ క్యాడర్ను ముందుకు నడిపిన వ్యక్తి ముంతాజ్ అనే నియోజకవర్గ ప్రజలు టిడిపి నాయకులు అన్నారు.



# నూతనంగా ప్రమాణస్వీకారం చేపట్టిన సర్పంచ్. ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం :

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

గాయత్రి వార్తలు : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో నూతనంగా ప్రమాణ స్వీకారం చేపట్టిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు జువ్వాడి నర్సింగరావు ని శాలువాతో సన్మానించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సేవ చేసి మంచి పేరు తెచ్చుకోవాలి అన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుక పోవాలని అందుకు నూతన సర్పంచ్ పాలకవర్గ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పక్షాన ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మీడియా ప్రతినిధులకు గ్రామ కార్యదర్శి క్షమాపణ చెప్పాలి..

గాయత్రి వార్తలు : మీడియా ప్రతినిధుల పట్ల దురుసుగా ప్రవర్తించిన వాంకిడి గ్రామ కార్యదర్శి శివ్ కుమార్ క్షమాపణ చెప్పాలని ఆసిఫాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు డిమాండ్ చేశారు. కార్యదర్శి తీరును నిరసిస్తూ గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిల్చోని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మీడియా ప్రతినిధులు మాట్లాడారు సర్పంచ్ ప్రమాణస్వీకారం న్యూస్ కవరేజ్ కు వెళ్లిన ఓ దళిత జర్నలిస్టు పట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి దురుసుగా ప్రవర్తించడంతో నీ సంగతి చూస్తానంటూ బెదిరింపుకు పాల్పడ్డారని చెప్పారు. మీడియా ప్రతినిధులకు గ్రామ కార్యదర్శి బహిరంగ క్షమాపణ చెప్పాలని..



**GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.